RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844

ఏప్రియల్ : 11 గురువారం సంపుటి : 28 సంచిక : 76




2

## 30 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక

# గిద్దలూరు లో దూసుకుపోతున్న ఫ్యాన్

- జనానికి పట్టని లోకల్... నాన్ లోకల్
- పల్లెల్ని వీడని ఫ్యాన్ ప్రభంజనం
- టిడిపి మైనస్ లను అనుకూలంగా మలుచుకుంటున్న వైకాపా

(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

గిద్దలూరు నియోజకవర్గంలో అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు బలం పుంజుకుంటుంది. అభ్యర్థులు మారిన జనం మాత్రం జగనన్న వెంటనే నడుస్తున్న వైనం కనిపిస్తుంది. లోకల్ నాన్ లోకల్ అంటూ టిడిపి లేవనెత్తిన అంశం ఏమాత్రం ప్రభావం చూపించడం లేదు. జనంలోకి పోయే నాయకుడిని గుండెలపై పెట్టుకుంటామంటూ జనం బహిరంగంగానే చెప్తున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో 80,000 పైగా ఓట్ల మెజార్టీతో వైసిపి అభ్యర్థి రాంబాబు ఇక్కడ గెలిచిన విషయం తెలిసిందే. ఈసారి అంత మెజార్టీ ఉండకపోవచ్చు కానీ గెలుపు మాత్రం పక్కా అంటూ వైసీపీకి సంబంధించిన నాయకులు స్పష్టం చేస్తున్నారు. నియోజకవర్గంలో తొలి నుండి కాంగ్రెస్ పార్టీ, ఆ తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలమైన కేడర్ కలిగి ఉంది. అన్నా రాంబాబు వైసీపీ అభ్యర్థిగా వచ్చిన తర్వాత ఆయన సొంత బలం, పార్టీ బలం కలసి రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద మెజార్టీ తెచ్చిన నియోజకవర్గంగా మారింది. ఇప్పుడు అన్నా రాంబాబు ను మార్కాపురం



పంపించి, మార్కాపురం అభ్యర్థి కే పి నాగార్జున రెడ్డిని అధిష్టానం గిద్దలూరు నుండి పోటీకి దించింది. మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి టీడీపీ నుంచి బరిలో ఉండగా ఆయనకు పోటీగా మార్కాపురం ఎమ్మెల్యేగా ఉన్న కేపీ నాగార్జున రెడ్డి గిద్దలూరు నుండి మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. గత కొన్ని నెలలుగా గిద్దలూరు నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబును, కొందరు రెడ్డి సామాజిక వర్గపు నేతలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఆ తర్వాత అభ్యర్థి మారడంతో ఆవ్యతిరేకత సర్దుకోవడానికి కాస్త సమయం కూడా పట్టింది. ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి సోదరుడు కృష్ణమోహన్ రెడ్డి మండలాల వారిగా, గ్రామాల వారిగా పార్టీలో ఉన్న గ్రూపులను, ఇబ్బందులను అధిగమించుకుంటూ ఒకదాని వెంట ఒకటి సరిచేసుకుంటూ ముందుకు పోతున్న వైనం స్పష్టంగా కనిపిస్తుంది.

వైసిపికి పునాది...గిద్దలూరు నియోజకవర్గం

మిగతాది 2

## ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



- పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలపై దృష్టి
- పోలింగ్ స్టేషన్లు పరిశీలించిన రిటర్నింగ్ అధికారి రాహుల్ మీనా

2

## గిద్దలూరు అభివృద్ధి కోసం ఫ్యాను గుర్తుపై ఓటెయ్యండి

- ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి కెపి సతీమణి కల్పన రెడ్డి, సోదరి అరుణ





3

## ఫ్యాను గుర్తుకు ఓటేద్దాం

## సంక్షేమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందాం

- ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాను గెలిపించాలని 26 వ వార్డులో ప్రచారం చేసిన అన్నా తనయుడు కృష్ణచైతన్య
- ఘన స్వాగతం పలికిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు





2

# గిద్దలూరు లో దూసుకుపోతున్న ఫ్యాన్

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మంచి పునాది. ఇక్కడ వైసిపి సాంప్రదాయ ఓట్ బ్యాంకు బలియంగానే ఉంది. అభ్యర్థుల వ్యక్తిత్వం తోడైతే విజయం నల్లేరు మీద నడక అనే నమ్మకం కూడా ఉంది. అభ్యర్థి కే పి నాగార్జున రెడ్డి, జనాల్లోకి ఆ రకమైన అభిప్రాయాన్ని తీసుకుపోవడంలో విజయం సాధించినట్లే. ఎలక్షన్లు అనగానే డబ్బులు ఖర్చు పెట్టడం, నాయకులను మెయింటైన్ చేయడం, గ్రామాల్లో క్యాడర్ను కలుపుకుపోవడం.. వీటన్నింటిలో కుందురు కృష్ణమోహన్ రెడ్డి అందెవేసిన చేయి. ఒకవైపు టిడిపి నాయకులు,డబ్బులు బయటకి తీయకుండా అధికార పార్టీ పై వ్యతిరేక మమ్మల్ని గెలిపిస్తుంది అనే భ్రమల్లో ఉన్నారు. ఇటువైపు అధికార పార్టీ నాయకులు ఇదే అదనుగా దూసుకుపోతున్న వైనం కూడా కలిసి వస్తుంది.నియోజకవర్గంలో మొత్తం ఆరు మండలాలు ఉన్నాయి. కొమరోలు, గిద్దలూరు, రాచర్ల మండలాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం పెద్దగా కనిపించకపోయినప్పటికీ టిడిపి తో నువ్వా నేనా అన్నట్లు పోరాడే పరిస్థితి మాత్రం ఉంది. ఇక బేస్తవారిపేట, కంభం, అర్ధవీడులో మండలాల్లో మాత్రం వైఎస్ఆర్సిపి ఎదురులేని శక్తిని ప్రదర్శించే అవకాశం కనిపిస్తుంది.ఈ మూడు మండలాలపై వచ్చే మెజార్టీ, మిగతా మూడు మండలాల్లో పోటాపోటీగా తెచ్చుకునే ఓట్లతో కలిపి కచ్చితంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందనే నమ్మకం రాజకీయ పరిశీలకుల అంచనాల్లో కనిపిస్తుంది. గతంలో రాంబాబు ఎమ్మెల్యేగా చేపట్టిన పలు కార్యక్రమాలు, నిధులు అభివృద్ధి పనులకు కేటాయించడం అవన్నీ కూడా ఇప్పుడు కలిసి వస్తున్న అంశాలు. గతంలో నాన్ రెడ్డి అనే ఒక ముద్రవేసి పార్టీలో అసమ్మతి రేకెత్తిన నాయకులు ఇప్పుడు ఎమ్మెల్యే అభ్యర్థి వెంట తిరుగుతూ ఉండడం కేపికి కలిసొచ్చే అంశాలు. వీటికి తోడు టిడిపి అభ్యర్థికి ఉన్న కొన్ని మైనస్లు ....వాటిని వైకాపా చక్కగా సద్వినియోగం చేసుకుంటున్న వైనం కూడా గెలుపుకు దోహదం చేస్తుందనడంలో ఏమాత్రం సందేహం లేదు.

## సామాన్య ప్రజలతో ఏమాత్రం టచ్ లోకి రాని ముత్తుముల...

ఎమ్మెల్యే గా ముత్తుముల అశోక్ రెడ్డి ఉన్నపుడు ఇంటివద్ద గంటల తరబడి ఆయన దర్శనం కోసం ఎదురు చూసే వారు సామాన్య ప్రజలు. ఈ విషయాన్ని ఇప్పటికీ కూడా స్థానికులు గుర్తు తెచ్చుకుంటున్నారు.ఎమ్మెల్యే అన్నా రాంబాబు విషయం ఇందుకు పూర్తి విరుద్ధంగా ఉండేదని జనం చెపుతున్నారు. ముత్తుముల ప్రవర్తన పట్ల జనానికి ఉన్న వ్యతిరేకత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బాగా కలిసి వస్తుందని స్థానిక ప్రజలు చెబుతున్న మాట. రాష్ట్రంలో మరోసారి వైసిపి నే వస్తుందని కొన్ని సర్వేలు చెప్పున్న క్రమంలో గిద్దలూరులో కూడా వైసిపికి మంచి వాతావరణాన్ని కల్పించడం ద్వారా గెలుపు పగ్గాలు వైసిపి చేపట్టిందని పరిశీలకులు పేర్కొంటున్నారు. మొదట్లో ఉన్న స్తబ్దత రాను రాను పక్కకు పోయి, కేపీ నే గెలుస్తున్నాడని నియోజకవర్గంలో టాక్ తీసుకొచ్చిన ఘనత ఇక్కడి పార్టీ వర్గాలకు సంబంధించిన ప్రత్యేకత. ఇక ఎన్ డి ఏ కూటమిలో సరైన ఐక్యత లేకపోవడం, జనసేన, బీజేపీలకు చెప్పుకోదగ్గ బలం లేకపోవడం, బీజేపీ బూచిని చూపి ముస్లిం ఓట్లను వైసిపి ఒడిసి పట్టుకునే ప్రయత్నం చేయడం, ఇవన్నీ కూడా ముత్తములకు కాస్త ఇబ్బంది పెట్టే పరిణామాలుగా చెప్పవచ్చు. ఆయన వ్యక్తిగత బలహీనతలతో పాటు, పార్టీ బలహీనతలు, వైసిపి ప్రభంజనం ముందు తట్టుకునే పరిస్థితి ఏమాత్రం కనిపించడం లేదనేది నిర్వివాదాంశం. నియోజకవర్గం లోవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాదులు ఏర్పడ్డాయి. ప్రస్తుతం కూడా అదే రీతిలో అనుకూల పవనాలు వీస్తున్నాయి. దీనితో కచ్చితంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరోసారి మంచిమెజార్టీ తో విజయం సాధిస్తుందని పరిశీలకుల అంచనా.

## ఎంపీ మాగుంట ప్రభావం ఎవరిపై?

తాజా మాజీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ప్రస్తుత ఎన్నికల్లో టిడిపి నుండి పోటీ చేయబోతున్నారు.గతంలో వైఎస్ఆర్సిపి నుంచి మంచి మెజార్టీతో విజయం సాధించిన ఆయనకు, జగన్మోహన్ రెడ్డి సీటు ఇవ్వకపోవడంతో ఆయన గత్యంతరం లేక టిడిపి నుండి బరిలో ఉన్నారు. అయితే మాగుంటకు వ్యక్తిగతంగా వైసీపీలోని అనేకమంది నాయకులతో సత్సంబంధాలు ఉన్నాయి. అలా గిద్దలూరు నియోజకవర్గంలో కూడా అనేకమంది మండల స్థాయి నాయకులు, ఎంపీ మాగుంట తో టచ్ లో ఉండడం వైకాపా నుకాస్త కలవరపెట్టే అంశం. ఎంపీగా ఆయన ఏం సాధించక పోయినా, ఏమిచేయకపోయినా ఆయన కుటుంబానికి ఉన్న వ్యక్తిగత ఇమేజ్ ఇప్పుడు పార్టీకి కాస్త కలిసివచ్చే అంశంగా ఆయన అభిమానులు చెప్పుకుంటున్నారు. ఇక అర్ధవీడు వంటి మారుమూల మండలాల్లో అయితే మాగుంట ను ఏ మాత్రం కేర్ చేయడం లేదు. ఆయన ఎంపీ అయ్యాక, ఐదు సంవత్సరాలలో ఒక్కసారి కూడా మా మండలం రాలేదంటూ స్థానిక నాయకులు,ప్రజలు ఆయన పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిణామాల నేపథ్యంలో మాగుంట తో టచ్ లో ఉన్న నాయకులు వైఎస్ఆర్సిపికి న్యాయం చేస్తారా ? లేదా మాగుంట కొమ్ము కాసి వైఎస్ఆర్సిపి ని అన్యాయం చేస్తారా అనేది ముందు ముందు గాని తేలాల్సిన విషయం.

# ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

అగ్ని న్యూస్,పొదిలి: మండలం లోని మూగచింతల, కొండాయపాలెం, దొండ్లేరు, ఓబులక్కపల్లి, బి.మాదాల వారిపాలెం, కంభాలపాడు, పోతవరం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల ను మార్కాపురం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్ మీనా బుధవారం సందర్శించారు. ఎన్నికల సందర్భంగా ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చుడాలని సిబ్బందిని ఆదేశించారు.ప్రతి ఒక్కరు ఓటుహక్కును వినియోగించు కోవాలని ప్రజలను ఆవిధంగా చైతన్యవంతం చేయాలని సూచించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించేందుకు ప్రతి అధికారి కృషి చేయాలని సూచించారు. సబ్ కలెక్టర్ వెంట పొదిలి సి.ఐ మల్లిఖార్జునరావు, మండల తహసీల్దార్,ఎస్సై జి.కొటయ్య, వి ఆర్వోలు, ఎన్నికల సిబ్బంది రిటర్నింగ్ అధికారులు పర్యటించారు.

# ఫ్యాను గుర్తుకు ఓటేద్దాం

అగ్ని న్యూస్, మార్కాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు ఉంటుందని, మే 13 న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి సంక్షేమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందామని మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణచైతన్య కోరారు.బుధవారం మార్కాపురం పట్టణంలోని 26 వ వార్డు లోని తూర్పు ద్వారము ఏరియా, సత్య నారాయణ స్వామి గుడి వీధి, విజయలక్ష్మి స్ట్రీట్, శ్రావణి హాస్పిటల్ ఏరియా, పొత్తంవారి వీధి, కూరగాయల మార్కెట్ ఏరియాలోని ప్రతి ఇంటింటికి తిరిగి మార్కాపురం వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన తండ్రి అన్నా రాంబాబు ను, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి, వేయించి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా అన్నా చైతన్య మాట్లాడుతూ మార్కాపురం పట్టణ అభివృద్ధి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తోనే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేయడం ద్వారా మన పట్టణ అభివృద్ధికి పాటు పదదామని కోరారు.రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమన్నారు. కుల,మత రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ సుపరిపాలన అందిస్తున్నారని తెలిపారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు యధావిధిగా కొనసాగించాలంటే జగనన్నను మరోసారి సీఎంను చేసుకోవాలన్నారు.ముందుగా ఎమ్మెల్యే అన్నా తనయుడిని పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు , ప్రజలు ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ లు ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్, నాయకులు షేక్ షెక్షావలి, గుంటక వెంకటరెడ్డి,బొగ్గరపు శేషయ్య, కశ్శెట్టి నగేష్, బుశ్శెట్టి నాగేశ్వరరావు, రఘుపతి శివ,రామడుగు రమేష్,బైసాని శేఖర్, 26వ వార్డు వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 30 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక

అగ్ని న్యూస్,కొనకనమిట్ల: మండలంలోని చినమన గుండం గ్రామానికి చెందిన 30 వైసీపీ కుటుంబాలు మార్కాపురం నియోజకవర్గ ఉమ్మడి కూటమి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో రావుల చెన్నకేశవులు, రావుల చెన్నారావు, రావుల బాల చెన్నయ్య, రావుల చెన్నకేశవులు, ఈర్ల గుణశేఖర్, ఈర్ల బాలవద్ధి, దోసపాటి బాల గురువయ్య, ఈర్ల బాలరాజు, రావుల బాల గురవయ్య, రావుల చంద్రశేఖర్, కసిబిసి చిన్నకొండయ్య,దోసపాటి నవీన్ కంబుగుంట్ల పాపయ్య, ఈర్ల హరికృష్ణ, కసిబిసి రవి, కసిబిసి చంద్రయ్య, ఈర్ల రామయ్య,ఈర్ల గుంటేయ్య,బత్తుల సురేష్, కందుల యేసయ్య, కందుల ఐరుమయ్య, పోలబోయిన పుల్లయ్య తదితర 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ఎన్డీఏ కూటమి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి సన్నిహితులు బెజవాడ సురేష్ రెడ్డి,కొనకనమిట్ల మండల తెలుగుదేశం నాయకులు, చినమనగుండం గ్రామ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :



## గిద్దలూరు అభివృద్ధి కోసం ఫ్యాను గుర్తుపై ఓటెయ్యండి

అగ్ని న్యూస్,గిద్దలూరు: నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తు పై ఓటు వేయాలని, వైసీపీ అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సతీమణి కల్పన, సోదరి అరుణ రెడ్డి లు ప్రజలను కోరారు.ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. మే13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న కుందూరు నాగార్జున రెడ్డిని, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేయుచున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లను ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, వైస్ చైర్మన్ లు ఆర్డీ రామకృష్ణా రావు, కాతా దీపిక, జెసియస్ టౌన్ కన్వీనర్ ఈశ్వర్ నాయుడు, బాదం గోపాల్,కో – ఆప్షన్ షేక్ మస్తాన్ వలీ ,కౌన్సిలర్లు దొంతా లక్ష్మీదేవి , మత్తయ్య,శ్రీ రాములు, మానం బాలి రెడ్డి,ముద్దర్ల శ్రీను,నాసరి శ్రీను,పోలేపల్లి శివ,శెక్షవలి,పెద్ద వలీ, గర్రే సుబ్బారావు ఖాతా నరసింహ రావు,టెక్స్ మో నాగేశ్వరరావు,కోటా సత్యం, పాండురంగా రెడ్డి, రామకృష్ణ రెడ్డి, చేరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కంచిపల్లే సర్పంచి సమాధుల రాజేశ్వరి,నిర్మలా దేవి, రమాదేవి,అనసూయమ్మ, హారూన్ రషీద్,అంబవరపు శ్రీకాంత్ రెడ్డి, సూరేపల్లి రామకృష్ణ,వెంకటరావు, గర్రే వెంకటేశ్వర్లు, గఫూర్, పాలుగుల్ల నరసింహ రెడ్డి, సుబ్బారెడ్డి, కలువ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి విజన్ క్లబ్ ఆధ్వర్యంలో

## యాత్రికులకు అల్పాహారం ఏర్పాటు



అగ్ని న్యూస్,మార్కాపురం: ఉగాది పండుగను పురస్కరించుకొని వాసవి విజన్ క్లబ్ ఆధ్వర్యంలో మార్కాపురం రైల్వే స్టేషన్ లో రాత్రిపూట యాత్రికులకు అల్పాహార కార్యక్రమము ఏర్పాటు చేశారు. కర్నాటక యాత్రికులు పెద్ద సంఖ్యలో ఉగాది సందర్భంగా శ్రీశైలం వస్తారు. తిరుగు ప్రయాణంలో వారు మార్కాపురం రైల్వే స్టేషన్ నుంచి కర్నాటక వెళుతుంటారు. ఈ ప్రయాణీకులకు అల్పాహారం ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమమునకు రీజినల్ చైర్ పర్సన్ పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, రీజినల్ సెక్రటరి సూరే కేశవరావు, జోన్ చైర్ పర్సన్ నారాయణం వెంకటేశ్వర్లు, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ దేసువెంకట ప్రసాదరావు,క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వెలుగూరి వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షుడు గుర్రం రామారావు, వాసవియన్స్ పోలేపల్లిసంతోష్ కుమార్, బైసాని నాగేశ్వరరావు లు పాల్గొన్నారు.

## ప్రజలందరూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలను అందుకోవాలి




అగ్ని న్యూస్, మార్కాపురం:ప్రజలందరూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలను అందుకోవాలని మార్కాపురం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ చప్పల్లి కనకదుర్గ తెలిపారు.కంభం గ్రామంలో చికిత్స పొందుతున్న ఒక మహిళకు ఆక్సిజన్ అవసరమై వారి అభ్యర్థన మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ పట్టణంలోని శ్రావణి హాస్పిటల్ నందు బుధవారం ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కనకదుర్గ మాట్లాడుతూ మార్కాపురం,పరిసర ప్రాంతాల ప్రజలందరూ కూడా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ఆక్సిజన్ అవసరమైన వారు సబ్ బ్రాంచ్ చైర్మన్ ను సంప్రదిస్తే కాన్సన్ట్రేటర్ను అందిస్తామని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నందు సభ్యత్వం తీసుకోవాలని కోరారు.








## కర్నాటక యాత్రికులకు అల్పాహారం మధ్యాహ్న భోజన సౌకర్యం ఏర్పాటు

అగ్ని న్యూస్, మార్కాపురం: ఉగాది సందర్భంగా శ్రీశైలం వచ్చి, తిరుగు ప్రయాణంలో ఉన్న కన్నడ యాత్రికులకు మార్కాపురం రైల్వే స్టేషన్ నందు మిత్రమండలి ఆధ్వర్యంలో అల్పాహారం, మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించారు.5000మంది యాత్రికులు ఈభోజన సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో మిత్రమండలి నాయకులు చక్కమాలకొండ నరసింహారావు,ఊటుకూరి రామకృష్ణ,కస్సెట్టి సుబ్బారావు, కలువ భాస్కర్, చక్క చిన్న నరసింహారావు కెవి సత్యనారాయణ, తాళ్లపల్లి ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## 9 మంది వాలంటీర్ల రాజీనామా

అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని చింతగుంట్ల గ్రామ సచివాలయంలో విధులు నిర్వర్తిస్తున్న 8 మంది గ్రామ వాలంటీర్లు బుధవారం స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా మండల కార్యాలయానికి వచ్చి ఎంపీడీవో తోట చందన కు మూకుమ్మడిగా రాజీనామా పత్రాలు అందజేశారు. అలాగే మండలంలోని పెద్ద యాచవరం గ్రామపంచాయతీ పరిధిలోని మొద్దులపల్లి గ్రామానికి చెందిన లింగాల శివపార్వతి అను వాలంటర్ రాజీనామా చేసి తమ రాజీనామా పత్రాన్ని ఎంపీడీవో తోట చందన కు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత కారణాల వల్ల వాలంటీర్ ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదు

- రౌడి షీటర్స్ కు కౌన్సిలింగ్
- ఎన్నికల నేపథ్యంలో ముందస్తు చర్యలు








అగ్ని న్యూస్,పొదిలి: శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించినా సహించేది లేదని పొదిలి సి.ఐ మల్లిఖార్జునరావు హెచ్చరించారు. పొదిలిలో సి.ఐ మల్లిఖార్జున రావు, ఎస్సై జి.కొటయ్య మండలంలోని వివిధ సందర్భాలలో వివాదాలలో తలదూర్చి రౌడిషీటర్స్ గా రికార్డులో నమోదు చేయబడిన వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టవ్యతిరేక కార్యాకలాపాలకు పాల్పడితే శిక్ష అర్హులవుతారని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టాన్ని చేతిలోకి తీసుకొవద్దని హెచ్చరించారు. శాంతిభద్రతల పై ఏదైన సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కొరారు.

## నియోజకవర్గ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు



- కాంగ్రెస్ అభ్యర్థి బూదాల అజితారావు

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: నియోజకవర్గ ముస్లిం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బూదాల అజితారావు,రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. 30 రోజుల నుండి అకుంఠిత దీక్షతో ఉపవాసాలతో ఉన్న ముస్లిం కుటుంబాలన్నీ ఆనందంగా పండుగను జరుపుకోవాలని ఆమె కోరారు.ముస్లింల ఉన్నతికి కృషి చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అన్నారు. రానున్న రోజుల్లో తిరిగి కాంగ్రెస్ బలోపేతం కావడం ఖాయమన్నారు. ఆంధ్ర బ్యాంక్ వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం జరుగుతుందని అలాగే తాను ముస్లిం సోదరులను ప్రత్యక్షంగా కలుస్తానని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజితారావు తెలిపారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు అందజేశారు.

## రాగసముద్రంలో ఇంటింటికి మన కందుల



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండలంలోని రాగసముద్రం గ్రామం లో ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచారం కందుల విఘ్నేష్ రెడ్డి,కందుల రోహిత్ రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లితెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డిని, ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో తర్లుపాడు మండలం తెలుగుదేశం నాయకులు, రాగసముద్రం గ్రామ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: నేడు రంజాన్ పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు వై పాలెం వైఎస్సార్ సీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్ర శేఖర్ రంజాన్ శుభాకాంక్షలను అందజేశారు. రంజాన్ మాసంలో కఠిన ఉపవాస దీక్షలతో హృదయాలను పవిత్రంగా మార్చుకొని నేడు రంజాన్ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకోవడంసంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీలకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి పనిచేసిన ఏకైక ప్రజారంజక ప్రభుత్వం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అన్నారు. ముఖ్యమంత్రి జగనన్న నిత్యం మైనారిటీల సంక్షేమానికి అభివృద్ధికి కృషి చేశారని, రాష్ట్రంలో అమలు చేసిన ప్రతి పథకంలో ముస్లిం సోదరులకు అధిక ప్రాధాన్యత ఇచ్చారనిఅన్నారు. ప్రస్తుత పరిస్థితులలో కురుక్షేత్ర యుద్ధం పాండవులు కౌరవులకు మధ్య జరుగుతుందని ఎన్నికలలో వైయస్ఆర్సీపీ గెలుపు ఖాయమన్నారు.ముందుగా ముస్లిం సోదరులకు ఆయన రంజాన్శుభాకాంక్షలు అందజేశారు

## రంజాన్ పండుగకు ముస్తాబైన ఈద్గాలు



అగ్ని న్యూస్,గిద్దలూరు: పవిత్ర రంజాన్ పండుగ సందర్భముగా పట్టణంలోని నంద్యాల రోడ్డు వద్ద గల ఈద్గా, కొంగలవీడు రోడ్డు లోని ఈద్గా లను రంజాన్ పండుగ నమాజుకొరకు సర్వాంగా సుందరంగా ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమమును గిద్దలూరు నగరపంచాయతీ కమీషనర్ వి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నగర పంచాయతీ శానిటరీ ఇన్స్పెక్టర్ టపా వలి తన సిబ్బందితో ఈద్గాలలోని పిచ్చి మొక్కలను తొలగించి చదును చేయించారు. జమాయత్ సఫాల కొరకు వరుస క్రమంలో లైన్ లను వేసి ఈద్గాల చుట్టూ ప్రక్కల సున్నం,బ్లీచింగ్ తో శుభ్రం చేయించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఎదుర్రాళ్ళపాడు లో కందుల వేణు ప్రచారం



అగ్ని న్యూస్, కొనకనమిట్ల: కొనకనమిట్ల మండలంలోని ఎదుర్రాళ్లపాడు గ్రామం లో ఇంటింటికి మన కందుల ప్రజాగళం ఎన్నికల ప్రచారం ఎన్ డి ఏ కూటమి అభ్యర్ధి కందుల నారాయణ రెడ్డి సోదరులు కందుల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం,జనసేన,బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థికందుల నారాయణ రెడ్డిని, ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి ని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల మండల తెలుగుదేశం నాయకులు మోరబోయిన బాబురావు,ఎదుర్రాళ్లపాడు గ్రామ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# కొత్తూరు లో తాటిపర్తి ప్రచారం



అగ్ని న్యూస్, దోర్నాల: దోర్నాల మండలం కొత్తూరు గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో యర్రగొండపాలెంనియోజకవర్గ వైసీపీఎమ్మెల్యే అభ్యర్ది తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. గడప గడపకు తిరుగుతు ఫ్యాన్ గుర్తుకి ఓటు వెయాలని, వైఎస్. జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చెయ్యాలని,ఎంపీ అభ్యర్ది చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి ఒక ఓటు,తనకు ఒక ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అని స్పష్టం చేశారు.

# టిడిపి గూటికి చేరిన వైసీపీ నాయకులు



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండలం లో టీడీపీ లోకి చేరికలు పెరిగిపోతున్నాయి. మండల కేంద్రము తర్లుపాడు గ్రామం లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సమక్షంలో వైసిపీ ముస్లిం మైనార్టీ నాయకులు, అలీసా పఠాన్,ఫిరోజ్ ఖాన్, షేక్ ఇమాంసా, షేక్. నన్నేసా, షేక్. రఫీ, షేక్. అప్రోజ్, సయ్యద్. రజాక్, షేక్. అస్లాం, అఫ్రీద్, అక్బర్, గుంటు. ఆశీర్వాదం, చింతం శ్రీనివాసులు మొత్తం 20 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపి గూటికి చేరారు. వారిని పార్టీ కండువా కప్పి టిడిపిలోకి మార్కాపురం మాజీశాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు రావి బాషాపతి రెడ్డి, సహకార సంఘంసొసైటీ మాజీ ప్రెసిడెంట్ తిప్పిరెడ్డి వెలుగొండ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు గౌతకట్ల సుబ్బయ్య , టీడీపీ యూత్ అధ్యక్షులు మేకల వెంకట్, వాణిజ్య విభాగం సభ్యులుగోపినాధ్ చౌదరి,కాలంగి శ్రీనివాసులు, ఈర్ల పెద్ద కాశయ్య,టిడిపి నాయకులు ఈర్ల వెంకటయ్య, కాలంగి. శ్రీనివాసులు, షేక్ ఖాసీంవాలి,టిడిపి వార్డ్ మెంబర్ గోసునరసింహ, షేక్. ఇమాంసా (చిన్న హెూమ్), కంచర్ల కాశయ్య,చింతగుంట్ల చిన్ని మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు, ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.



# జోరందుకున్న టీడీపీ ప్రచారం



- గెలుపే లక్ష్యంగా దూసుకెళుతున్న ఎరిక్షన్

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: పట్టణంలోని ఎన్జీవో కాలనీలో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు, టీడీపీ సీనియర్ నాయకులు డాక్టర్ మన్నే రవీంద్ర, ఎరిక్షన్ బాబు చెల్లెలు కోల కేథరీన్, వారి కుమార్తె భావన, కుమారుడు శశి ప్రీతం, ఎరిక్షన్ బాబు కుమారుడు గూడూరి అజిత్,కుమార్తె డాక్టర్ గూడూరి చెల్సియా పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబుని ముఖ్యమంత్రిగా, ఎరిక్షన్ బాబు ని ఎమ్మెల్యే గా మాగుంట శ్రీనివాస రెడ్డిని ఎంపీ గా చేసుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,మహిళలు పాల్గొన్నారు.

# నేడు సుంకేసుల లో టిడిపి సూపర్ సిక్స్ కార్యక్రమం



- మండల టీడీపీ అధ్యక్షుడు మెట్టు

అగ్ని న్యూస్, పెద్దారవీడు:నేటి సాయంత్రం 4 గంటలకు మండలంలోని సుంకేసుల గ్రామ పంచాయతీ లో సూపర్ సిక్స్ గడప గడప కార్యక్రమం జరుగునని, మండలం లోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతంచేయాలని మండల పార్టీ అధ్యక్షుడు మెట్టు శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొంటారని తెలిపారు. పెద్దారవీడు మండలంలోని తెలుగుదేశం, జనసేన,బీజేపీ రాష్ట్ర, జిల్లా, అనుబంధ, మండల, క్లస్టర్, యూనిట్, బూత్, గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొనాలని జయప్రదం చేయవలసిందిగా కోరారు.







**ఉగాది ఉత్సవాల సందర్భంగా బుధవారం శ్రీశైలంలో నిర్వహించిన ఉత్సవ దృశ్యాలు**

అగ్ని న్యూస్ శ్రీశైలం



# ఎమ్మెల్యే సమక్షంలో ... శ్రావణి ఆధ్వర్యంలో... వైయస్సార్సీపిలో చేరిన టీడీపీ నాయకులు



అగ్ని న్యూస్, మార్కాపురం: పొదిలి మండలం కు చెందిన 30 టీడీపీ కుటుంబాలు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు సమక్షంలో, శ్రావణి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ లో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మార్కాపురం అసెంబ్లీ నుంచి వైయస్సార్సీపి అభ్యర్థిగా పోటీచేస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా పోటీచేస్తున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి గెలుపుకు తామంతా కృషిచేస్తామని హామీ ఇచ్చారు.పొదిలి విశ్వనాథపురం 10వ వార్డు బీసీ కాలనీకి చెందిన 30 టిడిపి కుటుంబాల వారు శ్రావణి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి మార్కాపురం మండలం బోడపాడు గ్రామానికి వచ్చి ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆధ్వర్యంలో వైయస్సార్సీపిలో చేరి గెలుపుకు కృషిచేస్తామని ప్రకటించారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే రాంబాబు సాదరంగా ఆహ్వానించారు. పొదిలి అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెడతానని చెప్పారు. ఎపిఐఐసి ఛైర్మన్ ,జిల్లా వైయస్సార్సీపి అద్యక్షులు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్సీపి అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు.శ్రావణి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి ఆశయాలు, అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి టీడిపి నుంచి వైయస్సార్సీపిలోనికి చేరినట్లు తెలిపారు. టిడిపి నుంచి వైయస్సార్సీపిలోనికి చేరినకప్పి ఎమ్మెల్యే రాంబాబు సాదరంగా ఆహ్వానించారు. పొదిలి అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెడతానని చెప్పారు. ఎపిఐఐసి ఛైర్మన్, జిల్లా వైయస్సార్సీపి అద్యక్షులు జంకె వెంకటరెడ్డిమాట్లాడుతూ వైయస్సార్సీపి అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. శ్రావణి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి ఆశయాలు, అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి టీడిపి నుంచి వైయస్సార్సీపిలోనికి చేరినట్లు తెలిపారు. టిడిపి నుంచి వైయస్సార్సీపిలోనికి చేరిన వారిలో పాశం కొండయ్య, జి రామారావు, మధు, జిందాల్‌వలి, మల్లి, నరేంద్ర, ఆది, మారాసి వెంకటేశ్వర్లు, రమణయ్య, శ్రీను, చిన్నా. జి నాగరాజు, సుబ్బారావు, చాతరాజుపల్లి శ్రీనివాసులు, షేక్ మస్తాన్వలి, కే దుర్గారావు, జి కృష్ణయ్య తదితరులు ఉన్నారు. పార్టీలో చేరిన వారిని ఎమ్మెల్యే రాంబాబు ప్రత్యేకంగా అభినందించారు.




## ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అన్నా




అగ్ని న్యూస్, మార్కాపురం:

పవిత్ర రంజాన్ పండుగను ముస్లిం సోదరులుభక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు ఆకాంక్షించారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో అకుంటిత దీక్షతో ఉపవాసాలు చేపట్టి, పండుగ సందర్భంగా దీక్షలు విరమించి , పండుగను పవిత్రం గా మంచి వాతావరణంలో జరుపుకోవాలని అన్నా రాంబాబు కోరారు.

## రంజాన్ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకుందాం

**- ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కె.పి**



అగ్ని న్యూస్, గిద్దలూరు: ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ ను ప్రశాంత వాతావరణంలో ఉత్సాహంగా నిర్వహించుకోవాలని మార్కాపురం ఎమ్మెల్యే విధులు నియోజకవర్గం వైకాపా ఇన్చార్జి కేపీ నాగార్జున రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పండుగను ప్రశాంత వాతావరణంలో సామరస్యంగా నిర్వహించుకుని, అందరికీ స్ఫూర్తిని ఇవ్వాలని కేపీ నాగార్జున రెడ్డి అభిప్రాయపడ్డారు.

## స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్



అగ్ని న్యూస్, మార్కాపురం: సాధారణ ఎన్నికల నేపథ్యంలో మార్కాపురం ఎస్వీకేపీ కళాశాలలోని ఈవియం స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా లు పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ పరిసర ప్రాంతాలను, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, బందోబస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు తెలియచేసారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, స్థానిక అధికారులు స్ట్రాంగ్ రూంలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణం లో జరిగేలా పటిష్ట భద్రత, బందోబస్త్ ఏర్పాటు చేశామని, ఎన్నికలు పకడ్బందీగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల నిబంధలు ప్రతి ఒక్కరు పాటించాలని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరు గొడవలకు పోకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరగడానికి సహకరించాలని కోరారు.ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పీ బాలసుందరం, మార్కాపురం సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు,ఇతర శాఖల అధికారులు ఉన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)